# అకౌంటింగ్ - ప్రాథమిక అంశాలు

వినియోగదారుడిని సంతృప్తిపర్చడం ద్వారా లాభాలను ఆర్జించడమే అన్ని వ్యాపార సంస్థల ధ్యేయం. లాభాలు పొందడానికి కొన్ని వ్యాపార కార్యక్రమాలను (ఆర్థిక కార్యకలాపాలు) చేపట్టాలి. లాభార్జన కోసం చేసే మానవ కార్యక్రమాన్ని లేదా ప్రయత్నాన్ని వ్యాపారం అంటారు.

- అకౌంటింగ్ ప్రక్రియ అంటే?– ***వ్యాపార వ్యవహారాలను గుర్తించడం, చిట్టా, సహాయక చిట్టాల్లో రాయడం, ఆవార్జా ఖాతాల్లో నమోదు చేయడం, అంకణా, ముగింపు లెక్కల తయారీ***
- అకౌంటింగ్ సమాచారం ఎవరికి అవసరం?– ***యజమానులు, సంస్థ నిర్వాహకులు, ఉద్యోగస్తులు, రుణదాతలు, రుణగ్రస్తులు, బ్యాంకులు మొదలైనవి***
- ఆర్థిక సంవత్సరాంతంలో (12 నెలల కాలం) లాభాలను తెలుసుకోవడానికి తయారు చేసే ఖాతా?– ***లాభనష్టాల ఖాతా***
- ఒక నిర్ణీతకాలంలో వ్యాపారంలో అమ్మిన వస్తువులు, అందించిన సేవల ద్రవ్యమూలం? – ***రాబడులు***
- సముపార్జనకుగాను అదే కాలంలో సంస్థ ఉపయోగించిన ఆస్తుల ద్రవ్యమూల్యం? – ***వ్యయాలు***
- ఆర్థిక సంవత్సరం చివరి తేదీన వ్యాపార ఆర్థిక స్థితిని తెలుసుకోడానికి వేసే పట్టీ లేదా నివేదిక? – ***ఆస్తి, అప్పుల పట్టీ***
- ఆస్తి అప్పుల పట్టీలో ఆస్తుల, అప్పుల అమరిక ఏఏ విధాలుగా ఉంటుంది?– ***ద్రవ్యతక్రమం, స్థిరత్వ క్రమం***
- ద్రవ్యంలోకి తొందరగా మార్చగలిగే ఆస్తులు, అప్పును ఆ క్రమంలోనే రాయడం?– ***ద్రవ్యత క్రమం***
- స్థిరాస్తులు, శాశ్వత అప్పులను ఆ క్రమంలో రాయడం?– ***స్థిరత్వ క్రమం***
- ఒక ఏడాది కాలంలో వ్యాపారంలో లాభాలను పొందడానికి సంస్థ చేసే వ్యయాలు?– ***రాబడి వ్యయాలు***
- రాబడి వ్యయాలకు ఉదాహరణలు?– ***అద్దె, జీతాలు, వేతనాలు***
- ఒక ఏడాది కాలానికి వస్తు సేవల అమ్మకం, సంస్థ చేపట్టే కార్యక్రమాలకు లభించే ప్రతిఫలాలను ఏమంటారు?– ***రాబడి ఆదాయం***
- రాబడి ఆదాయం అంటే?– ***స్థిరాస్తులపై సంస్థ చేసే ఖర్చులు***
- పరోక్ష వ్యయాలను తీసివేయక ముందు సంస్థ గడించిన లాభం? – ***స్థూల లాభం***
- మొత్తం వ్యాపార కార్యక్రమాల ఫలితమే?– ***నికరలాభం***
- ఆర్థిక అకౌంటింగ్ ముఖ్య ఉద్దేశం?– ***లాభనష్టాలను కనుక్కోవడం, ఆస్తి, అప్పుల రూపంలో వ్యాపార సంస్థ ఆర్థిక స్థితిని అంచనా వేయడం***
- ముగింపు లెక్కల వల్ల?– ***వ్యాపార ఫలితాలు తెలుస్తాయి***
- అకౌంటింగ్ ప్రాముఖ్యాన్ని కౌటిల్యుడు ఎందులో వివరించాడు?– ***అర్థశాస్త్రంలో***

- డెబిట్, క్రెడిట్ పదాలు ఎక్కడి నుంచి వచ్చాయి? – ***లాటిన్ పదాలయిన డెబిట్యూర్, క్రెడిట్యూర్ నుంచి***
- జంట పద్ధు విధానాన్ని కనిపెట్టినవాడు? – ***లూకాపాసియాలి***
- 1494లో లూకాపాసియాలి జంట పద్దు విధానాన్ని గురించి తెలుపుతూ రాసిన గ్రంథం? – ***డి కంప్యూటిసెట్ స్క్రిప్ట్సురిస్***
- లూకాపాసియాలి ఏ దేశ వ్యాపారస్థుడు? – ***ఇటలీ (వెనిస్)***
- జంటపద్దు విధానం లూకాపాసియాలి ప్రకారం? – ***ఇద్దరు వ్యక్తుల మధ్య లేదారెండు వ్యాపార సంస్థల మధ్య జరుగుతుంది***
- 1553లో రుణ గ్రస్తులు, రుణదాతల ఖాతాలు రాసే పద్ధతి కనిపెట్టింది? – ***జేమ్స్‌పీల్***
- లెక్కలు రాసే పద్ధతిని 1795లో ఆంగ్లంలో వివరించిన వాడు? – ***ఎడ్వర్డ్ బోన్స్***
- అకౌంటింగ్‌లో ఇటీవలి కాలంలో వచ్చిన శాఖలు? – ***ద్రవ్యోల్బణ గణకశాస్త్రం, మానవ వనరుల అభివృద్ధి గణకశాస్త్రం, బాధ్యతాయుత గణకశాస్త్రం***
- గణకశాస్త్రాలన్నింటికీ మాతృక వంటిది, ప్రధానమైనది, ప్రాచీనమైనది? – ***ఆర్థిక గణక శాస్త్రం***
- అందరికీ సాధారణంగా ఆమోదయోగ్యమైన, హేతుబద్ధ మైన అకౌంటింగ్ సిద్ధాంతాలను రూపొందించేవారు? – ***అమెరికాలోని ఫైనాన్షియల్ అకౌంటింగ్ స్టాండర్డ్స్ బోర్డ్, బ్రిటన్‌లోని అకౌంటింగ్ స్టాండర్డ్స్ బోర్డ్, అకౌంటింగ్ స్టాండర్డ్స్ స్టీరింగ్ కమిటీ, భారత్‌లోని అకౌంటింగ్ స్టాండర్డ్స్ బోర్డ్, ఇంటర్నేషనల్ అకౌంటింగ్ స్టాండర్డ్స్ కమిటీ మొదలైనవి***
- వివిధ అంతర్జాతీయ సంస్థలు రూపొందించిన అకౌంటింగ్ సూత్రాలను ఏమంటారు? – ***సాధారణంగా అంగీకారం పొందిన గణక సూత్రాలు (జనరల్లీ యాక్సెప్టెడ్ అకౌంటింగ్ ప్రిన్సిపల్స్)***
- ఉత్పత్తి ప్రక్రియను చేపట్టే సంస్థలు? – ***ఉత్పత్తి సంస్థలు***
- ఉత్పత్తి సంస్థలు సంవత్సరాంతంలో తయారు చేసే ముగింపు లెక్కలు? – ***ఉత్పత్తిఖాతా, వర్తకపు ఖాతా, లాభనష్టాల ఖాతా, ఆస్తి అప్పుల పట్టీ లేదా నివేదిక***
- అంకణాలోని డెబిట్ నిల్వలు? – ***ఆస్తులు, ఖర్చులు, నష్టాలను సూచిస్తాయి***
- అంకణాలో క్రెడిట్ నిల్వలు? – ***అప్పులు, ఆదాయాలు***
- సంస్థలోని అన్ని రాబడి అంశాలను? – ***ఉత్పత్తి, వర్తకం, లాభనష్టాల ఖాతాల్లో రాయాలి***
- అన్ని పెట్టుబడి లేదా మూలధన సంబంధిత అంశాలను? – ***ఆస్తి అప్పుల పట్టీలో రాయాలి***
- రాబడి ఆదాయాలకు ఉదాహరణ? – ***వచ్చిన కమీషన్, వచ్చిన డివిడెండ్***
- పెట్టుబడి ఖర్చులకు ఉదాహరణ? – ***భవనాల కొనుగోలు, యంత్రాల కొనుగోలు***
- ఆస్తుల అమ్మకం ద్వారా పొందిన ఆదాయం? – ***పెట్టుబడి ఆదాయం***
- ప్రారంభ సరుకు, నికర కొనుగోళ్ళు, ప్రత్యక్ష ఖర్చులు? – ***వర్తకపు ఖాతాలో డెబిట్ వైపు వస్తాయి***
- నికర అమ్మకాలు, ముగింపు సరుకు? – ***వర్తకపు ఖాతాలో క్రెడిట్ వైపు వస్తాయి***
- స్థూలలాభం=? – ***నికర అమ్మకాలు – అమ్మిన సరుకు వ్యయం***
- అమ్మకాలు–అమ్మకాల వాపసులు=? – ***నికర అమ్మకాలు***

- కొనుగోలు-కొనుగోలు వాపసులు =?-***నికర కొనుగోళ్ళు***
- స్థూల నష్టం =?- ***అమ్మిన సరుకు వ్యయం - నికర అమ్మకాలు***
- గత సం।। చివర అమ్ముడుపోకుండా ఉన్న ముగింపు సరుకు ప్రస్తుత సం।।?- ***ప్రారంభ సరుకు అవుతుంది***
- సరుకు కొనడానికి, వస్తువులను ఉత్పత్తి చేయడానికి అయ్యే ఖర్చులన్నీ?- ***ప్రత్యక్ష ఖర్చులు***
- రవాణా, కొనుగోలు రవాణాను వర్తకపు ఖాతాలో?- ***డెబిట్ వైపు రాయాలి***
- ఉత్పత్తిలో ప్రత్యక్షంగా పాల్గొనే కార్మికులకు చెల్లించే ప్రతిఫలం?- ***వేతనం***
- కొనుగోలు చేసిన సరుకును మున్సిపాలిటీ పరిధిలోకి తీసుకురావడానికి చేసే ఖర్చు?- ***ఆక్ట్రాయ్***
- యంత్రాలను సరైన స్థితిలో ఉంచడానికి వాడే దూది, ఆయిల్, గ్రీసు, సబ్బు, బోల్టులు లాంటి చిన్న చిన్న వస్తువులను?- ***వినియోగిత స్టోర్స్ అంటారు***
- సరుకుల ఎగుమతి, దిగుమతి సందర్భంలో ఉండే పన్ను?- ***కస్టమ్స్***
- దేశంలో ఉత్పత్తి అయిన వస్తువులపై విధించే పన్ను?- ***ఎక్సైజ్***
- ఉత్పత్తి ప్రక్రియలో ఆస్తులపై ఇతరులకు ఉన్న హక్కును, ఒప్పందాన్ని వాడుకున్నందుకు చెల్లించే మొత్తం?- ***రాయల్టీ***
- ఒక గణక సంవత్సర కాలంలో సంస్థ ఖర్చులు, వ్యయాలు, ఆదాయాలు, లాభాలను చూపే ఖాతా?- ***లాభనష్టాల ఖాతా***
- లాభనష్టాల ఖాతాలో డెబిట్ వైపు వచ్చే అంశాలు?- ***పరోక్ష వ్యయాలు***
- లాభనష్టాల ఖాతానిల్వ?- ***నికరలాభం/నికరనష్టం***
- స్థిరమూలధన పద్ధతి అమలులో ఉంటే నికరలాభం లేదా నికర నష్టాన్ని?- ***కరెంట్ ఖాతాకు బదిలీ చేయాలి***

**బుక్ కీపింగ్:** బుక్ కీపింగ్.. అకౌంటింగ్‌లో అంతర్భాగం. ఇది వ్యవహారాలను పుస్తకాల్లో నమోదుచేసి, వాటిని నిర్వహించేందుకు సంబంధించినది.


## బుక్ కీపింగ్‌లో చేసే పనులు

- వ్యవహారాలను, సంఘటనలను గుర్తించడం.
- గుర్తించిన వ్యవహారాలను, సంఘటనలను సాధారణంగా ఉపయోగించే కొలమానంలో కొలవడం.
- గుర్తించిన, కొలిచిన వ్యవహారాలను వాటి అనుబంధ ఖాతా పుస్తకాల్లో కాలక్రమంలో నమోదు చేయడం.
- నమోదు చేసిన వ్యవహారాలను, సంఘటనలను ఆవర్జాలో వర్గీకరించడం.

## అకౌంటింగ్ నిర్వచనం

అమెరికన్ అకౌంటింగ్ అసోసియేషన్ ఈ విధంగా నిర్వచి స్తుంది. ''వ్యవహారాలను గుర్తించి, కొలిచి, ఆర్థికపరమైన సమాచారం అందజేయటం ద్వారా తీర్పులు, నిర్ణయాలు తీసుకోవటంలో వాటిని ఉపయోగించే వారికి సహకరించే ప్రక్రియ''ను అకౌంటింగ్ గా నిర్వచించారు.

## అకౌంటింగ్ చక్రం




## అకౌంటింగ్ లాభాలు

- ఒక ఆర్థిక సంవత్సరంలో సంస్థ లాభం లేదా నష్టాన్ని నిర్ధారించడానికి ఉపయోగపడుతుంది.
- సంస్థ ఆర్థిక స్థితిని తెలుసుకోవచ్చు.
- సంస్థ ఖాతా పుస్తకాల నిర్వహణ ద్వారా చట్టపరమైన నిబంధనను అమలు చేయొచ్చు.
- వ్యాపార కార్యక్రమాల ప్రణాళికల తయారీకి, నిర్ణయాలు తీసుకునేందుకు ఉపయోగపడుతుంది.

### అకౌంటింగ్ శాఖలు

| 1. ఆర్థిక అకౌంటింగ్ (FinancialAccounting) | 2. కాస్ట్ అకౌంటింగ్ (Cost Accounting) | 3. యాజమాన్య అకౌంటింగ్ (Management Accounting) |
|---|---|---|

## అకౌంటింగ్ భావనలు:

అందరికీ ఆమోదయోగ్యమైన అకౌంటింగ్ ప్రమేయాలను అకౌంటింగ్ భావనలుగా చెప్పొచ్చు.

- వ్యాపార సంస్థ వేరు, దానికి మూలధనాన్ని సమకూర్చిన యజమాని వేరు అనే భావన? – ***వ్యాపారం ప్రత్యేక అస్తిత్వం***
- ఈ భావన ప్రకారం మూలధనాన్ని యజమాని వ్యాపారానికి ఇచ్చిన అప్పుగా భావిస్తారు? ఇది? – ***ప్రత్యేక అస్తిత్వ భావన***
- వ్యాపారం దీర్ఘకాలం కొనసాగుతుందని చెప్పే భావన? – ***గతిశీల సంస్థ భావన***
- స్థిరాస్తులను కొన్నధరకు నమోదు చేసి దాని జీవితకాలం ఆధారంగా తరుగుదల ఏర్పాటు చేయడం? – ***గతిశీల సంస్థభావన***
- ద్రవ్యరూపంలో వ్యక్తీకరించడానికి వీలయ్యే వ్యవహారాలు మాత్రమే అకౌంటింగ్ రికార్డుల్లో ఉండే భావన? – ***ద్రవ్యకొలమాన భావన***
- వ్యాపార వ్యవహారాలను వాటికైన వ్యయం ఆధారంగా మాత్రమే పుస్తకాల్లో నమోదు చేయాలి అనే భావన? – ***వ్యయ***

భావన

- ప్రతి డెబిట్‌కు సమాన మొత్తంలో క్రెడిట్ ఉంటుందని తెలియజేసే భావన? - ***ద్వంద్వరూప భావన***
- ద్వంద్వ రూప భావన ప్రకారం? - **ఆస్తులు = అప్పులు లేదా ఆస్తులు = అప్పులు + యజమాని మూలధనం**
- సంస్థ ఆర్థిక స్థితిని మదింపు చేయడానికి దాని జీవితకాలాన్ని కొన్ని గణక కాలాలుగా విభజించాలి అని తెలియజేసే భావన? - ***గణక కాలమాన భావన***
- ఒక గణక కాలానికి సంబంధించిన లాభనష్టాలను కనుక్కోడానికి ఆ గణక కాలానికి చెందిన రాబడిని, ఖర్చులను జతపర్చాలన్నది ఏ భావన? - ***జతపరిచే భావన***
- ఏ భావన ఆధారంగా చెల్లించాల్సిన ఖర్చులు, ముందుగా చెల్లించిన ఖర్చులు, రావాల్సిన ఆదాయం, ముందుగా వసూలైన ఖర్చులు, రావాల్సిన ఆదాయం, ముందుగా వసూలైన ఆదాయాన్ని ఖాతా పుస్తకాల్లో సర్దుబాటు చేసి ఆర్థిక నివేదికలు తయారు చేస్తారు. - ***జతపరిచే భావన***
- ఆదాయాలను అవి నగదుగా వసూలైనప్పుడు మాత్రమే వాటిని ఆదాయంగా పరిగణించాలి అనే భావన? - ***రాబడి గుర్తింపు భావన లేదా వసూలు భావన***
- ఏ భావన ప్రకారం ఒక ఆదాయం వసూలు అయినా, కాకపోయినా అది ఏ సంవత్సరంలో సంపాదించారో దాన్ని ఆ సంవత్సర ఆదాయంగానే గుర్తించాలి? - ***సంపాదన/ సముపార్జన భావన***
- ఒకే విధమైన అకౌంటింగ్ విధానాలను ప్రతి సంవత్సరం పాటించాలని ఏ సంప్రదాయం చెబుతుంది? - ***ఏకరూపత సంప్రదాయం***
- దేని ప్రకారం వ్యాపారానికి సంబంధించి నమ్మదగిన పూర్తి సమాచారాన్ని ఆర్థిక నివేదికల్లో తప్పక తెలియచేయాలి? - ***బహిరంగ పర్చడం***
- భవిష్యత్ లాభాలను లెక్కలోకి తీసుకోకుండా, రాబోయే నష్టాలకు మాత్రం ఏర్పాటు చేయాలి అని చెప్పేది? - ***మితవాద సంప్రదాయం***
- ఆర్థిక నివేదికలను తయారు చేసేటప్పుడు ఆయా విషయాల ప్రాముఖ్యాన్ని దృష్టిలో ఉంచుకోవాలి అని చెప్పే సంప్రదాయం? - ***ప్రాముఖ్యత సాంప్రదాయం***

**అకౌంటింగ్ సంప్రదాయాలు**

| 1. ఏకరూపత | 2. బహిరంగ పరచటం | 3. మితవాదం లేదా వివేకం | 4. సంబంధం | 5. సాధ్యత లేదా ప్రాముఖ్యత |
|---|---|---|---|---|

వ్యాపార వ్యవహారాలను రెండు విధాలుగా నమోదు చేస్తారు.

1. ఒంటి పద్దు విధానం 2. జంట పద్దు విధానం

## ఒంటి పద్దు విధానం

వ్యవహారాల నమోదు అశాస్త్రీయంగా, అసంపూర్తిగా ఉంటుంది. ఇందులో ఓ వ్యవహారానికి సంబంధించి రెండు అంశాలకు బదులు ఒక అంశం మాత్రమే (డెబిట్ లేదా క్రెడిట్) నమోదు చేస్తారు.

## జంట పద్దు విధానం

ఈ విధానాన్ని ఇటలీకి చెందిన లుకాపాసియాలో కనుగొన్నారు. ప్రతి వ్యవహారంలోనూ ఒక ఖాతాకు డెబిట్, మరో ఖాతాకు క్రెడిట్ చేస్తారు. ఇదే జంట పద్దు సూత్రం.

- జంట పద్దు విధానంలోని వ్యవహారాలన్నింటినీ ఎన్ని రకాలుగా విభజించవచ్చు?– ***రెండు రకాలు అవి***

  1) వ్యక్తిగత ఖాతాలు 2) వ్యక్తిగతేతర ఖాతాలు
- వ్యక్తిగత ఖాతాల్లో ఉండేవారు?– ***సహజ వ్యక్తులు, కృత్రిమ వ్యక్తులు, ప్రాతినిధ్య వ్యక్తులు***
- సహజ వ్యక్తులకు ఉదాహరణ?– ***రామ్‌చరణ్, సమంత***
- కృత్రిమ వ్యక్తులకు ఉదాహరణ?–***శ్రీరామ్ చిట్స్, ఎస్‌బీఐ***
- ప్రాతినిధ్య వ్యక్తులకు ఉదాహరణ?– ***చెల్లించాల్సిన జీతాలు***
- వాస్తవిక ఖాతాలు అంటే?– ***కనిపించే, కనిపించని ఆస్తులకు సంబంధించినవి***
- కనిపించే ఆస్తులకు ఉదాహరణ?– ***భవనాలు, యంత్రాలు, ఫర్నీచర్***
- కనిపించని ఆస్తులకు ఉదాహరణ? – ***గుడ్‌విల్, పేటెంట్లు, కాపీరైట్స్***
- ఖర్చులు, నష్టాలు, ఆదాయాలు, లాభాలకు సంబంధించిన ఖాతాలను ఏమంటారు?– ***నామమాత్రపు ఖాతాలు***
- జంటపద్దు అంటే? – ***ప్రతి వ్యవహారంలో రెండు అంశాలుంటాయి. అవి డెబిట్, క్రెడిట్***
- సొంత వ్యాపార సంస్థలు, భాగస్వామ్య వ్యాపార సంస్థలకు తప్పనిసరి కాని అకౌంటింగ్ విధానం?– ***జంట పద్దు విధానం***
- కార్పొరేట్ సంస్థలు తప్పనిసరిగా పాటించాల్సిన అకౌంటింగ్ విధానం?– ***జంట పద్దు విధానం***

## ఖాతాలు – వర్గీకరణ

జంట పద్దు విధానంలోని వ్యవహారాలన్నింటినీ మూడు ఖాతాలుగా విభజించవచ్చు. అవి.. 1. వ్యక్తిగత ఖాతా లు. 2. వాస్తవిక ఖాతాలు. 3. నామమాత్రపు ఖాతాలు.

1. **వ్యక్తిగత ఖాతాలు:** (వ్యక్తులు, కృత్రిమ వ్యక్తులు)

   సూత్రం: పుచ్చుకొనే వారి ఖాతాకు డెబిట్ చేయాలి.

   ఇచ్చేవారి ఖాతాకు క్రెడిట్ చేయాలి.
2. **వాస్తవిక ఖాతాలు:** (ఆస్తులకు సంబంధించినవి)

   సూత్రం: సంస్థలోకి వచ్చే ఆస్తిని డెబిట్ చేయాలి

   సంస్థ నుంచి పోయే ఆస్తిని క్రెడిట్ చేయాలి
3. **నామమాత్ర ఖాతాలు:** (వ్యయాలు, నష్టాలు, ఆదాయాలు, లాభాలు)

   సూత్రం: వ్యయాలను, నష్టాలను డెబిట్ చేయాలి.

   ఆదాయాలను, లాభాలను క్రెడిట్ చేయాలి.

- ఒక వ్యక్తికి, ఆస్తికి, అప్పుకు ఖర్చుకు లేదా ఆదాయానికి సంబంధించి ఒక నియమిత కాలంలో జరిగిన వ్యవహారాలన్నింటి ఫలితాలు తెలుసుకోవడానికి రాసే సంగ్రహ నివేదికను?– ***ఖాతా అంటారు***

- ఖాతా ఏ ఆకారంలో ఉంటుంది? **– టి**
- టి ఆకారంలోని ఎడమవైపు భాగాన్ని ఏమంటారు? **– డెబిట్**
- కుడివైపు భాగాన్ని ఏమంటారు? **– క్రెడిట్**
- ఆవర్జాను ఎన్ని భాగాలుగా విభజిస్తారు? **– మూడు భాగాలుగా. అవి..**

  ***1. రుణగ్రస్తుల ఆవర్జా***

  ***2. రుణదాతల ఆవర్జా***

  ***3. సాధారణ ఆవర్జా***
- అమ్మకాల నుంచి, అమ్మకాల వ్యయాన్ని తగ్గించి చూపే ఖాతా? **– వర్తకపు ఖాతా**
- ఆర్థిక, అమ్మకం, పంపిణీ ఖర్చులు, పరిపాలనను చూపుతూ నికరలాభం లేదా నికర నష్టాన్ని చూపే ఖాతా? **– లాభనష్టాల ఖాతా**
- ముగింపు లెక్కలపై ఆసక్తిగలవారు? **– నిర్వాహకులు, వాటాదారులు, రుణదాతలు, పెట్టుబడిదారులు, బ్యాంకర్లు మొదలైనవారు**
- ఉత్పత్తి ప్రక్రియను చేపట్టే సంస్థలు, వర్తక లాభనష్ట ఖాతా, ఆస్తి అప్పుల పట్టీ కంటే ముందే తయారు చేసే ఖాతా? **– ఉత్పత్తి ఖాతా**
- వస్తువుల తయారీకి అయిన వ్యయాన్ని చూపే ఖాతా? **– ఉత్పత్తి ఖాతా**
- వర్తకపు ఖాతా తయారీ వల్ల తెలిసే అంశం? **– స్థూలలాభం/స్థూలనష్టం**

## చిట్టా

ఇదొక పుస్తకం. ఇందులో వ్యాపార వ్యవహారాలను వాటి కాలానుగుణంగా నమోదు చేస్తారు. అన్ని వ్యవహారాలను తొలుత చిట్టాలో రాస్తారు. అందుకే దీన్ని తొలి పద్దు పుస్తకంగా పేర్కొంటారు.

- చిట్టాలో ఐదు వరుసలు ఏవి? **– తేదీ, వివరాలు, ఆవర్జా, పుట సంఖ్య, డెబిట్ మొత్తం రూ॥, క్రెడిట్ మొత్తం రూ.॥.**

## తొలి పద్దు పుస్తకమైన చిట్టా నమూనా

| తేదీ | వివరాలు | ఆవర్జా పుట సంఖ్య | డెబిట్ మొత్తం | క్రెడిట్ మొత్తం |
|---|---|---|---|---|
| 1 | 2 | 3 | రూ. 4 | రూ. 5 |
| | డెబిట్ చేయాల్సిన ఖాతా<br>పేరు టు క్రెడిట్ చేసే<br>ఖాతాపేరు (క్లుప్త వివరణ) | | | |

## ఆవర్జా(లెడ్జర్)

అకౌంటింగ్ చక్రంలోని రెండో దశ ఆవర్జా. ఇది వ్యక్తిగత, వాస్తవిక, నామమాత్రపు ఖాతాలకు సంబంధించిన వ్యవహారాల ఖాతాలను రాసే పుస్తకం. చిట్టాలో రాసిన అన్ని డెబిట్, క్రెడిట్ అంశాలన్నీ ఆవర్జాలో సంబంధిత ఖాతాలకు బదిలీ అవుతాయి. ఈ బదిలీ ప్రక్రియనే ఆవర్జా నమోదని అంటారు. ఆవర్జాను తుది పుస్తకమని పేర్కొంటారు.

- అన్ని ఖాతాలకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని తెలియచేసే పుస్తకం? **– ఆవర్జా**
- ఆవర్జాపుట సంఖ్య అంటే? **– చిట్టాలోని డెబిట్, క్రెడిట్ ఖాతాల ఎదురుగా వాటిని ఆవార్జాలోని ఏ పుటలో రాశారో ఆ సంఖ్య**
- చిట్టాపద్దులు రాసేటప్పుడు? **– వ్యాపార సంస్థ కోణంలో ఆలోచించి ప్రభావితమయ్యే రెండు ఖాతాలు గుర్తించాలి**

## సహాయక చిట్టాలు

వ్యాపార వ్యవహారాలను, వాటి స్వభావాన్ని బట్టి వేర్వేరు పుస్తకాల్లో రాస్తారు. ఈ ప్రత్యేక పుస్తకాలనే సహాయక చిట్టా లంటారు.

వీటిలో వివిధ రకాలున్నాయి. అవి.. 1. కొనుగోలు చిట్టా 2. అమ్మకాల చిట్టా 3. కొనుగోలు వాపసుల చిట్టా 4. అమ్మకాల వాపసుల చిట్టా 5. నగదు చిట్టా 6. వసూలు హుండీల చిట్టా 7. చెల్లింపు హుండీల చిట్టా 8. అసలు చిట్టా.

- సహాయక చిట్టాల వల్ల పెద్దసంస్థలకు ఆదా అయ్యేవి? **– కాలం, శ్రమ**
- అరువుకు సరుకు కొన్నప్పుడు మాత్రమే రాసే చిట్టా? **– కొనుగోలు చిట్టా**
- నగదుకు సరుకు కొనుగోలు చేసి, ఆస్తిని నగదుకు కాని, అరువుకు కాని కొనుగోలు చేసినప్పుడు? **– కొనుగోలు చిట్టాలో రాయకూడదు**
- అరువుకు సరుకు అమ్మినప్పుడు మాత్రమే రాసే చిట్టా? **– అమ్మకాల చిట్టా**
- సరుకును అరువుపై కొనుగోలు చేసి వాపసు చేసినప్పుడు రాసే చిట్టా? **– కొనుగోలు వాపసుల చిట్టా, ఇచ్చిన వాపసుల చిట్టా**
- అరువుకు అమ్మిన సరుకు వాపసు వచ్చినప్పుడు రాసే చిట్టా? **– అమ్మకాల వాపసుల చిట్టా, వచ్చిన వాపసుల చిట్టా**
- నగదుకు సంబంధించిన అన్ని వ్యాపార వ్యవహారాలు రాసే పుస్తకం? **– నగదు చిట్టా**
- వ్యాపార సంస్థకు వచ్చిన బిల్లులు, ప్రామిసరీ నోట్లు రాసే పుస్తకం? **– వసూలు హుండీల చిట్టా**
- వ్యాపార సంస్థ చెల్లింపు చేయాల్సిన హుండీలు, ప్రామిసరీ నోట్లు రాసే పుస్తకం? **– చెల్లింపు హుండీల చిట్టా**
- ఏ చిట్టాలో కూడా నమోదు చేయడానికి వీలుకాని వ్యాపార వ్యవహారాలను రాసే పుస్తకాన్ని ఏమంటారు? **– అసలు చిట్టా**
- స్థిరాస్తులను అరువుపై కొనుగోలు చేసినప్పుడు రాసే చిట్టా? **– అసలు చిట్టా**
- వ్యాపార సంస్థ కొత్తగా వ్యాపారాన్ని మూలధనం, ఆస్తులతో ప్రారంభిస్తే రాసే ప్రారంభ పద్దులను? **– అసలు చిట్టాలో రాస్తారు**
- తప్పులను సవరించేందుకు రాసే సవరణ పద్దులు? **– అసలు చిట్టాలో రాస్తారు**
- ముగింపు లెక్కల తయారీలో భాగంగా రాసే సర్దుబాటు పద్దులను? **– అసలు చిట్టాలో రాస్తారు**
- ముగింపు పద్దులను? **– అసలు చిట్టాలో రాస్తారు**
- అమ్మకందారుడు సరుకుతోపాటు, సరుకుధరలు, పరిమాణం, ఇచ్చిన డిస్కౌంట్ మొదలైన వివరాలతో తయారు చేసే పట్టీ? **– ఇన్వాయిస్**
- కొనుగోలు చిట్టా, అమ్మకాల చిట్టాను ఏ పట్టీ ఆధారంగా తయారు చేస్తారు? **– ఇన్వాయిస్ పత్రం**

- అమ్మకం ధర మీద, ఇన్వాయిస్ మీద కొంతశాతం తగ్గింపు ఇవ్వడాన్ని ఏమంటారు? – ***వర్తకపు డిస్కౌంట్***
- అమ్మకాల వాపసు చిట్టాను దేని ఆధారంగా రాస్తారు? – ***క్రెడిట్ నోట్***
- ఖాతాదారులకు అరువుపై అమ్మిన సరుకు వాపసు వచ్చినప్పుడు ఆ మేరకు అతని ఖాతాకు క్రెడిట్ చేయడమైందని తెలుపుతూ పంపే పత్రమే? – ***క్రెడిట్ నోట్***
- కొనుగోలు వాపసుల చిట్టాను దేని ఆధారంగా రాస్తారు? – ***డెబిట్ నోట్***
- సరుకును వాపసు చేసేటప్పుడు వాపసు చేసిన సరుకు విలువను సప్లయ్‌దారుని ఖాతాకు డెబిట్ చేసినట్లు తెలియజేసే నోట్? – ***డెబిట్ నోట్***
- తొలిపద్దు పుస్తకంగా, మలిపద్దు పుస్తకంగా అంటే చిట్టాగా, ఆవర్జాగా ద్వంద్వ పాత్ర వహించే చిట్టా? – ***నగదు చిట్టా***
- వ్యాపార వ్యవహారాలు అయిన నగదు వసూలు, నగదు చెల్లింపులు రాసే పుస్తకం? – ***నగదు పుస్తకం***
- నగదు చిట్టాలోని రకాలు? –

  ***1) సాధారణ నగదు చిట్టా 2) రెండు వరుసల నగదు చిట్టా***

  ***ఎ) నగదు, డిస్కౌంట్ వరుసల నగదు చిట్టా***

  ***బి) బ్యాంక్, డిస్కౌంట్ వరుసల నగదు చిట్టా***

  ***3) మూడు వరుసల నగదు చిట్టా***

  ***4) విశ్లేషణాత్మక చిల్లర నగదు చిట్టా***
- అమ్మకందారు కొనుగోలుదారుకు అమ్మకం ధరపై ఇచ్చే తగ్గింపు? – ***వర్తకపు డిస్కౌంట్***
- గడువు తేదీ కంటే ముందు, గడువు తేదీన తీసుకున్న మొత్తాన్ని ఇచ్చినందుకు ఇచ్చే తగ్గింపు? – ***నగదు డిస్కౌంట్***
- గడువు తేదీకి ముందే చెల్లించినప్పుడు పొందే తగ్గింపు? – ***వచ్చిన డిస్కౌంట్***
- గడువు తేదీన, ముందే నగదు వచ్చినప్పుడు ఖాతాదారునికి ఇచ్చే తగ్గింపు? – ***ఇచ్చిన డిస్కౌంట్***
- ఇరువైపులా నగదు, బ్యాంకు, డిస్కౌంట్ వరుసలు ఉండే నగదు పుస్తకం? – ***మూడు వరుసల నగదు చిట్టా***
- వ్యాపార వ్యవహారంలో ఉన్న డెబిట్, క్రెడిట్ అంశాలు రెండింటిని నగదు చిట్టాలో డెబిట్ వైపు, క్రెడిట్‌వైపు ఒకేసారి ఒకే తేదీన నమోదు చేసినట్లయితే ఆ పద్దు? – ***ఎదురు పద్దు***

## బ్యాంకు నిల్వల సమన్వయ పట్టీ

సాధారణంగా వ్యాపార సంస్థలు ఈ కింద పేర్కొన్న వాటి కోసం బ్యాంకులో ఖాతాను తెరుస్తాయి. అవి.. దొంగతనం అరికట్టడం, ఉద్యోగులు నిధులను దుర్వినియోగం చేయకుండా చూసేందుకు, చెల్లింపులు జరిపినట్లు సాక్ష్యాల కోసం, దూరప్రాంతాల్లో ఉన్నవారికి చెల్లింపులు, వారి నుంచి వసూలు సులభతరం కావడానికి.

## బ్యాంకు నిల్వల సమన్వయ పట్టిక తయారు చేసే విధానం

బ్యాంకు నిల్వల సమన్వయ పట్టికను ఒక నిర్ణీత కాలానికి అంటే నెల, మూడు నెలలు, అర్ధ సంవత్సరం లేదా ఏడాదికి తయారు చేస్తారు. సంస్థ తన అనుకూలతను బట్టి కాలాన్ని నిర్ణయించుకుంటుంది. లెక్కలో నగదు పుస్తకం, పాస్‌బుక్‌ల

www.sakshieducation.com

నిల్వలు రెండూ ఇచ్చినప్పుడు ఆ రెండింటి కాలాన్ని గమనించాలి. రెండు పుస్తకాలు ఒకే కాలానికి సంబంధించినవి అయితే ఒక పుస్తకంలో నమోదు అయి మరొక పుస్తకంలో నమోదు కాని వ్యవహారాలను మాత్రమే పరిగణించాలి.


- బ్యాంకులో ఖాతా తెరిచినప్పుడు, నగదును బ్యాంకులో డిపాజిట్ చేసినప్పుడు, ఆఫీసు అవసరాలకు నగదును బ్యాంకు నుంచి తీసినప్పుడు, వచ్చిన చెక్కును అదేరోజు కాకుండా వేరొక రోజు బ్యాంకులో వేసినప్పుడు? – ***ఎదురు పద్దు వస్తుంది***
- బ్యాంకుల ద్వారా అన్ని లావాదేవీలు నడిపే పెద్ద వ్యాపార సంస్థలు చిల్లర ఖర్చుల కోసం కొంత నగదు నిల్వ ఉంచుకొని ఖర్చులను నమోదు చేసే పుస్తకం? – ***చిల్లర నగదు చిట్టా***
- నెల ప్రారంభంలో ఉన్న చిల్లర నగదు నుంచి ఖర్చు చేసిన మొత్తాన్ని భర్తీ చేసి, తరువాతి నెల ప్రారంభ నిల్వ కూడా అంతేమొత్తంతో ఉండే విధంగా చిల్లర నగదును భర్తీ చేసే పద్ధతి? – ***బయానా భర్తీ పద్ధతి***
- సాధారణంగా నగదు పుస్తకం? – ***డెబిట్ నిల్వ చూపుతుంది***
- బ్యాంకులో ఖాతా ప్రారంభించిన వ్యక్తికి బ్యాంకు ఇచ్చే పుస్తకం? – ***పాస్‌బుక్***
- ఖాతాదారుడికి బ్యాంకు ఇచ్చేది? – ***జమకట్టు చిట్టీ, చెక్కు పుస్తకం, పాస్‌బుక్, ఏటీఎం/డెబిట్‌కార్డు***
- పాస్‌బుక్ అనేది బ్యాంకు పుస్తకాల్లో వ్యాపారస్తుని ఖాతా? – ***నిజప్రతి మాత్రమే***
- బ్యాంకు నిల్వల సమన్వయపట్టీ రాసేప్పుడు తేడా వచ్చిన పద్దులను ఒక జాబితాలో రాసి పాస్‌బుక్ నిల్వల ఆధారంగా సవరిస్తే? – ***నగదు పుస్తకం నిల్వ వస్తుంది***
- బ్యాంకు నిల్వల సమన్వయ పట్టీలో రెండు దశలు? – ***రెండు పుస్తకాలను పోల్చి తేడాలు కనుక్కోవడం, బ్యాంకు నిల్వల సమన్వయ పట్టీ తయారీ***
- అనుకూల నిల్వలు అంటే? – ***నగదు పుస్తకం డెబిట్ నిల్వ పాస్‌బుక్ క్రెడిట్ నిల్వ***
- ప్రతికూల నిల్వలు అంటే? – ***నగదు పుస్తకం క్రెడిట్ నిల్వ పాస్‌బుక్ డెబిట్ నిల్వ***
- రెండు పుస్తక నిల్వల తేడాకు కారణాలు? – ***ఎ. వసూలు కాని చెక్కులు బి. చెల్లించని చెక్కులు సి. డిపాజిట్ కాని చెక్కులు డి. ఓవర్‌డ్రాఫ్ట్‌పై వడ్డీ, బ్యాంకు చార్జీలు మొదలైనవి పాస్‌బుక్‌లో మాత్రమే నమోదు ఇ. తప్పులు. ఎఫ్. చెక్కులు, బిల్లుల అనాదరణ జి. సంస్థ ఖాతాదారునిచే నేరుగా బ్యాంకులో జమ చేసిన నగదు.***

## తప్పుల సవరణ

అంకణావల్ల అంక గణితపు కచ్చితత్వం రుజువు కానప్పుడు తయారు చేసిన లెక్కల్లో ఎక్కడో తప్పు దొర్లినట్లు భావించాల్సి ఉంటుంది. ఎక్కడైనా తప్పులు దొర్లితే వ్యాపార సంస్థ వాస్తవ, నికర ఫలితాన్ని (లాభం– నష్టం), ఆర్థిక పరిస్థితిని (ఆస్తులు – అప్పులు) కనుక్కో వడం వీలుకాదు. వాస్తవ నికర ఫలితాన్ని, ఆర్థిక పరిస్థితి ని కనుక్కోవడానికి అంకణా వల్ల వెల్లడికాని తప్పులను కూడా కనుక్కోవాల్సి ఉంటుంది. కాబట్టి వ్యాపార సంస్థ పుస్తకాల్లో దొర్లిన తప్పులను సవరించడం తప్పనిసరి. వ్యాపార సంస్థ పుస్తకాల్లో దొర్లిన తప్పులను సరిదిద్దడాని కి చేసే గణన ప్రక్రియను తప్పుల సవరణ అంటారు.

- అకౌంటింగ్ ప్రక్రియలో జరిగే పొరపాట్లు? – ***అకౌంటింగ్ తప్పులు***
- అకౌంటింగ్ ప్రక్రియలో జరిగిన తప్పులను అకౌంటింగ్ ప్రక్రియ ద్వారా చేయడం? – ***తప్పుల సవరణ***

- జంటపద్దు విధాన సూత్రాలకు భిన్నంగా, రాబడి అంశాలకు బదులుగా పెట్టుబడి అంశాలతో, పెట్టుబడి అంశాలకు బదులుగా రాబడి అంశాలతో పద్దులు రాయడం? – ***సిద్ధాంతపరమైన తప్పు***
- వ్యాపార వ్యవహారాలను తొలిపద్దు పుస్తకమైన చిట్టాలో గాని మలిపద్దు పుస్తకమైన ఆవర్జాలోగాని నమోదు చేయడం మరిచినప్పుడు జరిగే తప్పు? – ***వదిలి వేయడం వల్ల తప్పు***
- చిట్టాలో, సహాయక చిట్టాలోని పద్దుల తప్పులు, చిట్టా నుంచి ఆవర్జాలో నమోదయిన తప్పు, కూడికలు, తీసివేతలు, నిల్వలు తేల్చడంలో జరిగే తప్పులు? – ***ఆకృత లేదా అకార్యకరణ తప్పులు***
- ఒక ఖాతాలోని తప్పు వేరొక ఖాతాలోని తప్పుకు సరిపోతే అది? – ***సరిపెట్టే తప్పు***
- తప్పుల ప్రభావం ఒక ఖాతాకు పరిమితమైతే అంకణా లో తేడా వస్తుంది. దీన్ని తాత్కాలికంగా ఒక ఖాతాకు మళ్లించి ముగింపు లెక్కలు చేస్తారు. ఆ ఖాతాపేరు? – ***అనామతు ఖాతా***




## ముగింపు లెక్కలు

- ఏడాది చివర్లో సంస్థ.. తన ఆర్థిక పరిస్థితిని ఆస్తి, అప్పుల పరంగా తెలుసుకునేందుకు ముగింపు లెక్కల్ని తయారు చేస్తుంది. లాభనష్టాలను తెలుసుకునేందుకు వర్తకపు, లాభనష్టాల ఖాతాను, ఆస్తి, అప్పుల స్థితిగతులను తెలుసుకునేందుకు ఆస్తి, అప్పుల పట్టీని తయారు చేస్తుంది.
- వ్యాపార ఫలితాలు అంటే ఒక సంవత్సర కాలంలోని లాభాలు లేదా నష్టాలు. వీటిని లాభనష్టాల ఖాతాను తయారు చేసి తెలుసుకుంటారు. వాటినే ఆదాయపు పట్టిక అంటారు.

### ముగింపు లెక్కల వల్ల లాభాలు:

1. వ్యాపారపు ఆర్థిక ఫలితం (లాభమా? నష్టమా?) తెలుస్తుంది.
2. వ్యాపారపు ఆర్థిక పరిస్థితి (ఆస్తులు, అప్పులు) తెలుస్తుంది.
3. వ్యాపార ద్రవ్యత్వ పరిస్థితిని, ఆర్థిక పటిష్టతను గుర్తించవచ్చు.
4. పన్నులను లెక్కించేందుకు ఉపయోగపడుతుంది.

## ఓవర్ డ్రాఫ్ట్

- కొన్నిసార్లు వ్యాపార సంస్థకు తన బ్యాంకు ఖాతాలో ఉన్న నిల్వ కంటే ఎక్కువ మొత్తం అవసరమవుతుంది.

ఇలాంటి సందర్భాల్లో ఓవర్‌డ్రాఫ్ట్ రూపంలో బ్యాంకు నుంచి అప్పు తీసుకుంటుంది. ఈ పరిస్థితిలో సంస్థకు బ్యాంకు రుణదాత అవుతుంది. ఈ రుణంపై సంస్థ వడ్డీ చెల్లించాలి. ఓవర్‌డ్రాఫ్ట్ అంటే వసూళ్ల కంటే చెల్లింపులు ఎక్కువగా ఉండటం.

## తరుగుదల

- ఓ సంస్థ తాను దీర్ఘకాలం మనుగడలో ఉంటుందని భావించి తన వ్యవహారాలను నమోదు చేస్తుంది. దీన్నే గతి శీల సంస్థ భావన అంటారు. దీన్ని అనుసరించి సంస్థ ఆస్తులను రెండు రకాలుగా వర్గీకరించవచ్చు. అవి.. 1.స్థిరా స్తులు (భవనాలు, యంత్రాలు, ఫర్నిచర్ తదితరాలు). 2. చరాస్తులు (రుణగ్రస్తులు, సరుకు, వసూలు హుండీలు తదితరాలు).
- ఆస్తి విలువ క్రమేపీ తగ్గడాన్ని తరుగుదల అని అంటాం. తరుగుదల స్థిరాస్తులలోనే ఉంటుంది. అందువల్ల తరు గుదల అనే పదాన్ని స్థిరాస్తులకు సంబంధించి మాత్రమే ఉపయోగించాలి.
- ఆస్తుల తరుగుదలను ఏర్పరిచేందుకు వివిధ పద్ధతులు అమల్లో ఉన్నాయి. కానీ, వివిధ పారిశ్రామిక, వాణిజ్య సంస్థలు తరుగుదలను ఏర్పరిచేందుకు సాధరణంగా రెండు ముఖ్యమైన పద్ధతులను ఉపయోగిస్తాయి. అవి.. 1. స్థిర వాయిదా పద్ధతి. 2. తగ్గుతున్న నిల్వల పద్ధతి.
- **స్థిర వాయిదాల పద్ధతి:** ఈ పద్ధతిలో ప్రతి సంవత్సరం ఆస్తి కొన్న ఖరీదుపై ఒక స్థిరమొత్తం లేదా కొంత శాతాన్ని ఆస్తి విలువ నుంచి తగ్గిస్తారు. ఆస్తి కొన్న ఖరీదుపై తరుగుదలను ఏటా లెక్కించడం వల్ల, అన్ని సంవత్సరాలకు తరుగుదల, మొత్తాలు స్థిరంగా ఉంటాయి. అందుకే దీన్ని స్థిరవాయిదాల పద్ధతి అంటారు.
- **తగ్గుతున్న నిల్వల పద్ధతి:** ఈ పద్ధతిలో మొదటి ఏడాది ఆస్తి కొన్న ఖరీదుపై తరుగుదలను లెక్కిస్తారు. మిగిలిన సంవత్సరాల్లో ఆస్తి తగ్గుతున్న నిల్వలపై మాత్రమే తరుగుదలను లెక్కిస్తారు. అందుకే దీన్ని నిల్వల పద్ధతిగా పేర్కొంటారు.

**తరుగుదలకు కారణాలు**

- అరుగు, తరుగు
- లుప్తత
- భౌతిక శక్తులు
- కాలగమనం
- ఉద్గ్రహణ

- స్థిరాస్థి విలువ, నాణ్యత తగ్గిపోవడమే? – ***తరుగుదల***
- భారత కంపెనీల చట్టం 1956 ప్రకారం సంస్థలు లాభా లు ప్రకటించేటప్పుడు? – ***తరుగుదల తప్పక చేర్చాలి***
- ఆస్తిని ఉపయోగించడం వల్లనే కాక, అరుగుదల, లుప్తత, కాలగమనం, భౌతిక శక్తుల ప్రభావం వల్ల? – ***తరుగుదల ఏర్పడుతుంది***
- గనులు, నూనెబావులు, క్వారీల్లో ఏర్పడే తరుగుదలను? – ***తగ్గింపు (డిప్లిటేషన్) అంటారు***
- కనిపించని దీర్ఘకాలిక ఆస్తుల విలువను ప్రతి సం॥ రద్దు చేయడాన్ని? – ***క్షీణత అంటారు***
- తరుగుదల పద్ధతులు ప్రధానంగా? – ***స్థిర వాయిదాల పద్ధతి, తగ్గుతున్న నిల్వల పద్ధతి, వార్షిక పద్ధతి, తరుగుదల నిధి, నిక్షేపనిధి పద్ధతి, బీమా పాలసీ పద్ధతి, పునర్మూల్యాంకన పద్ధతి, గంటకు యంత్రపు ఖర్చు పద్ధతి***

- స్థిర వాయిదాల పద్ధతి? – ***సరళరేఖా పద్ధతి, సమాన వాయిదాల పద్ధతి***
- స్థిర వాయిదాల పద్ధతిలో ఆస్తి జీవితాంతం ప్రతి సం॥ ? – ***కొంత స్థిరశాతాన్ని తరుగుదలగా రద్దు చేస్తారు***
- స్థిర వాయిదాల పద్ధతి తరుగుదల సూత్రం? – ***తరుగుదల = ఆస్తిఖరీదు+ స్థాపన ఖర్చు – అవశేషపు విలువ/ జీవితకాలం***
- తగ్గుతున్న నిల్వల పద్ధతి? – ***క్రమక్షీణ నిల్వల పద్ధతి***
- ఏ పద్ధతిలో ప్రతి సంవత్సరం చివరన తగ్గుతున్న ఆస్తి నిల్వలపై స్థిర శాతంలో తరుగుదల లెక్కించి ఆస్తి నుంచి తగ్గిస్తారు? – ***తగ్గుతున్న నిల్వల పద్ధతి***
- తెలిసిన అప్పును గానీ, బాధ్యతను గానీ, నష్టాన్ని గానీ చెల్లించడానికి ఉంచిన మొత్తం? – ***ఏర్పాటు***
- ఏర్పాట్లకు ఉదాహరణలు? – ***తరుగుదల కోసం ఏర్పాటు, మరమ్మతుల కోసం ఏర్పాటు, పన్నుల కోసం ఏర్పాటు***
- సంస్థల్లో భవిష్యత్‌లో ఏర్పడే బాధ్యతలు, నష్టాలు ముందుగా తెలిసిరావు వాటివల్ల సంస్థ దెబ్బతినకుండా ఉండేందుకు లాభాల నుంచి కొంత మొత్తం ప్రత్యేకంగా కేటాయించడం? – ***రిజర్వులు***

## కన్‌సైన్‌మెంట్ ఖాతాలు

టోకు వర్తకుడు, ఉత్పత్తిదారులు తమ వస్తువులను సౌకర్యవంతంగా, లాభదాయకంగా అమ్మాలంటే ఓ ప్రతినిధి అవసరం. ప్రతినిధి.. వర్తకుడు పంపిన సరుకును అమ్మి, తన సేవలకుగాను కొంత కమీషన్ పొందుతాడు. ఇలా ఒక ప్రాంతంలో ఉన్న వర్తకుడు తన సరుకులను వేరొక ప్రాంతంలో ఉన్న ప్రతినిధికి కమీషన్ మీద అమ్మకానికి పంపడాన్ని కన్‌సైన్‌మెంట్ అంటారు. సరుకు పంపే వ్యక్తిని కన్‌సైనర్ అని, సరుకు పొందిన వ్యక్తిని కన్‌సైనీ అని అంటారు. ఏజెంట్ ద్వారా సరుకులను అమ్మే విధానాన్ని కన్‌సైన్‌మెంట్ వ్యాపారంగా పేర్కొనవచ్చు.

- **కమీషన్:** కన్‌సైనర్.. తన సరుకులను అమ్మినందుకుగాను కన్‌సైనీకి చెల్లించిన ప్రతిఫలమే కమీషన్. ఇది ప్రధానంగా మూడు రకాలు. 1. సాధారణ కమీషన్. 2. అదనపు కమీషన్. 3. డెల్ క్రెడరీ కమీషన్.

- సరుకు యజమాని తన వర్తక ప్రతినిధికి కమీషన్ పద్ధతిపై అమ్మకానికి సరుకు పంపడం? – ***కన్‌సైన్‌మెంట్***
- సరుకు పంపేవ్యక్తి లేదా సంస్థ? – ***ప్రిన్సిపాల్ లేదా కన్‌సైనర్***
- కన్‌సైన్‌మెంట్‌లో సరుకు భౌతికంగా కన్‌సైనీకి బదిలీ అయినా ఆ ఆస్తిపై యాజమాన్యపు హక్కు? – ***కన్‌సైనర్ (సరుకు పంపే వర్తకుడి)కే ఉంటుంది***
- కన్‌సైన్‌మెంట్ వ్యవహారంలో రవాణాలో సరుకు నష్టం జరిగినా, కన్‌సైనీ గిడ్డంగిలో జరిగినా? – ***కన్‌సైనరే భరించాలి***
- కన్‌సైన్‌మెంట్‌పై లాభనష్టాలన్నింటినీ? – ***కన్‌సైనరే భరిస్తాడు***
- కన్‌సైన్‌మెంట్‌కు సంబంధించి అన్ని ఖర్చులు కన్‌సైనర్ పెట్టినా కన్‌సైనీ (సరుకు పొందిన వ్యక్తి) పెట్టినా? – ***కన్‌సైనరే భరిస్తాడు***
- సాధారణ అమ్మకంలో సరుకు వివరాలైన నాణ్యత, ధర, పరిమాణం, విలువ మొదలైన విషయాలు తెలుపుతూ అమ్మకందారుడు పంపించే పత్రం? – ***ఇన్వాయిస్***
- కన్‌సైన్‌మెంట్‌లో కన్‌సైనర్, కన్‌సైనీకి సరుకుతో పాటు పంపే పత్రం? – ***ప్రొఫార్మ ఇన్వాయిస్***
- ప్రొఫార్మ ఇన్వాయిస్‌లో? – ***సరుకు ధర, ఇతర వివరాలుంటాయి***

- అమ్మకం వివరాలు, ఖర్చులు, కన్‌సైనీ కమీషన్, కన్‌సైనీ చెల్లించిన అడ్వాన్సు, ఇంకా కన్‌సైనర్‌కు చెల్లించాల్సిన మొత్తం వివరాలతో కన్‌సైనీ, కన్‌సైనర్‌కు పంపే పత్రం? – ***అకౌంట్ సేల్స్***
- కన్‌సైనర్ మొత్తం ఖర్చులు, కన్‌సైనీ గిడ్డంగికి సరుకు చేర్చేందుకు కన్‌సైనీ చెల్లించిన అన్ని ఖర్చులను? – ***ప్రత్యక్ష ఖర్చులు అంటారు***
- కన్‌సైనీ ఇతర ఖర్చులను? – ***పరోక్ష ఖర్చులు అంటారు***
- కన్‌సైన్‌మెంట్‌పై మిగిలిన సరుకు విలువ లెక్కించడానికి? – ***ప్రత్యక్ష ఖర్చులను మాత్రమే లెక్కలోకి తీసుకోవాలి***
- కన్‌సైనీ పొందే ప్రతిఫలం? – ***కమీషన్***
- కమీషన్లు ఎన్ని రకాలు? – ***మూడు రకాలు***
- సాధారణ కమీషన్ అంటే? – ***కన్‌సైనీ అందించే మామూలు సేవలకు ఇచ్చేది. దీన్ని స్థూల అమ్మకాలపై నిర్ణీత శాతంగా లెక్కిస్తారు.***
- అరువు అమ్మకాల వల్ల ఏర్పడే రానిబాకీల నష్టాన్ని కన్‌సైనీ భరించినందుకు అతనికి ఇచ్చే కమీషన్? – ***డీల్ క్రెడరీ కమీషన్***
- అమ్మకాలు పెంచడానికి ప్రోత్సాహకంగా కన్‌సైనీకి ఇచ్చే అదనపు కమీషన్? – ***ఓవర్ రైడింగ్ కమీషన్***
- కన్‌సైనర్ పుస్తకాల్లో రాసే ఖాతాలు? – ***కన్‌సైన్‌మెంట్ ఖాతా, కన్‌సైనీఖాతా, కన్‌సైన్‌మెంట్‌పై పంపిన సరుకు ఖాతా***
- ప్రతి కన్‌సైన్‌మెంట్ ఖాతా శీర్షికను? – ***కన్‌సైన్‌మెంట్ సరుకు పంపిన ప్రాంతం పేరుతో రాయాలి***
- కన్‌సైన్‌మెంట్‌పై లాభ నష్టాలను తెలిపే నామమాత్రపు ఖాతా? – ***కన్‌సైన్‌మెంట్ ఖాతా***
- కన్‌సైనీ నుంచి రావాల్సిన మొత్తాన్ని తెలిపే వ్యక్తిగత ఖాతా? – ***కన్‌సైనీఖాతా***
- కన్‌సైన్‌మెంట్‌పై పంపిన సరుకు వివరాలను తెలిపే వాస్తవిక ఖాతా? – ***కన్‌సైన్‌మెంట్‌పై పంపిన సరుకు ఖాతా***
- సహజమైన కారణాల వల్ల కన్‌సైన్‌మెంట్ సరుకు నష్టపోతే? – ***సాధారణ నష్టం అంటారు***
- మిగిలిన సరుకు విలువ =? – ***కన్‌సైన్‌మెంట్‌పై పంపిన మొత్తం సరుకు ఖరీదు/ చేరిన సరుకు ముగింపు సరుకు***
- ప్రమాదాల వల్ల గానీ అజాగ్రత్త వల్లగానీ సరుకు నష్టం జరిగితే అది? – ***అసాధారణ నష్టం***
- ప్రొఫార్మా ఇన్వాయిస్ ధరకు సరుకు పంపితే నిజమైన లాభం తెలుసుకొనేందుకు? – ***కన్‌సైనర్ సర్దుబాటు పద్దులు రాయాలి***
- వ్యాపారస్తుడి వ్యక్తిగతబీమా, ఆదాయపు పన్నులు? – ***అతని వ్యక్తిగత ఖర్చులు***
- డిస్కౌంట్ అంటే? – ***నగదు డిస్కౌంట్ మాత్రమే***
- ఇచ్చిన డిస్కౌంట్ నష్టం కాబట్టి? – ***లాభనష్టాల ఖాతాలో డెబిట్ చేయాలి***
- ఒక స్థిరాస్థిని వాడడం వల్ల ఆస్తి తగ్గుదలను లాభనష్టాల ఖాతాలో డెబిట్ చేస్తారు. దీన్నేమంటారు? – ***తరుగుదల***
- రుణగ్రస్తుల నుంచి వసూలు కావని నిర్ధారించిన, వసూలు కాని మొత్తాలు? – ***రాని బాకీలు***
- అమ్మకాలు వృద్ధి చేసే ఉద్దేశంతో కొన్ని సంస్థలు తమ వస్తువులను ఉచితంగా ఖాతాదారులకు పంపిణీ చేస్తాయి. వాటిని? – ***నమూనాలు (శాంపుల్స్) అంటారు***
- ఉత్పత్తి ఖాతాలో చూపే వ్యయాలు? – ***ప్రత్యక్ష వ్యయాలు, ఫ్యాక్టరీ ఖర్చులు***

## స్థిర, చరాస్తుల లిక్విడ్ క్యాష్, అప్పులు

- వ్యాపార నిర్వహణకు ఉపయోగపడుతూ, సంస్థకు ప్రయోజనం ఇచ్చేవి? – **ఆస్తులు**
- సంస్థకు వ్యాపారంలో దీర్ఘకాల ప్రయోజనం ఇచ్చే ఆస్తులు? – **స్థిరాస్తులు**
- ఒక సం॥లో నగదుగా మారే ఆస్తులు, స్వల్పకాలిక అప్పులు చెల్లించడానికి వినియోగించే ఆస్తులు? – **చరాస్తులు**
- చరాస్తులకు ఉదాహరణ? – ***వసూలు బిల్లులు, రుణగ్రస్తులు, స్వల్పకాలిక పెట్టుబడులు***
- కష్టం, నష్టం లేకుండా వెంటనే నగదులోకి మార్చుకోగల ఆస్తులు? – ***లిక్విడ్ ఆస్తులు/శీఘ్ర ఆస్తులు***
- లిక్విడ్ లేదా శీఘ్ర ఆస్తులకు ఉదాహరణ? – ***చేతిలో నగదు, బ్యాంకులో నగదు, స్వల్పకాలిక పెట్టుబడులు***
- కంటికి కనిపించని, భౌతిక ఆకారంలేని, తాకడానికి వీలులేని ఆస్తులు? – ***కనిపించని ఆస్తులు***
- కనిపించని ఆస్తులకు ఉదాహరణ? – ***గుడ్‌విల్, పేటెంట్లు, కాపీరైట్లు, ట్రేడ్ మార్కులు***
- యదార్థంగా ఆస్తులు కాకుండా ఏమాత్రం విలువ లేని వాటిని? – ***కృత్రిమ ఆస్తులు అంటారు***
- కృత్రిమ ఆస్తులకు ఉదా॥? – ***ప్రారంభ ఖర్చులు, లాభనష్టాల ఖాతా, డెబిట్ నిల్వ***
- వాస్తవంగా సంస్థలోని ఆస్తులు కాకపోయినా ఒక సంఘటన జరగడం లేదా జరగక పోవడం వల్ల సంస్థ ఆస్తిగా మారే ఆస్తి? – ***ఆగంతక ఆస్తి***
- ఆగంతక ఆస్తులకు ఉదాహరణ? – ***కోర్టు కేసులో ఉన్న ఆస్తి***
- ఒక సంస్థ ఇతరులకు చెల్లించాల్సిన మొత్తమే? – ***అప్పులు***
- సంస్థలో దీర్ఘకాలం కొనసాగుతూ, కేవలం సంస్థ మూసివేత జరిగినప్పుడు మాత్రమే చెల్లించే అప్పులు? – ***స్థిర అప్పులు (మూలధనం) అంటారు***
- ఒక సం॥కాలంలో చెల్లించాల్సిన అప్పులను? – ***ప్రస్తుత అప్పులు అంటారు***
- ఒక అనిశ్చిత సంఘటన వల్ల ఏర్పడే అప్పు? – ***ఆగంతక అప్పు***
- లాభం గుర్తింపు భావన ప్రకారం ఆ అకౌంటింగ్ సంవత్సరానికి చెందిన వ్యయాలు, ఆదాయాలు నగదు రూపంలో చెల్లించినా చెల్లించకపోయినా, వసూలు అయినా కాకపోయినా ముగింపు లెక్కల పరిధిలోకి తీసుకుపోవాలి. వీటిని ఏమంటారు? – ***సర్దుబాట్లు అంటారు***
- ఆర్జించినా వసూలు కాని ఆదాయాన్ని? – ***వసూలు కావాల్సిన ఆదాయం అంటారు***
- రుణగ్రస్తుల నుంచి కొన్ని మొత్తాల్లో బాకీలు వసూలు కావని అంచనా వేసి దానికోసం ఏర్పాటు చేసే నిధి? – ***రాని బాకీల నిధి/సంశయాత్మక బాకీల నిధి***
- రాని బాకీల నిధిని ఏర్పాటు చేసి లాభనష్టాల ఖాతాలో డెబిట్ చేయడం? – ***మితతత్వ భావన***
- కొన్ని సందర్భాల్లో అరువు అమ్మకాలపై రుణగ్రస్తులు చెల్లించాల్సిన మొత్తాలను ఒక నిర్ణీత గడువుతేదీలోగా చెల్లిస్తే వారికి ఇచ్చే డిస్కౌంట్ కోసం ఏర్పాటు చేసే నిధి? – ***రుణగ్రస్తుల డిస్కౌంట్ నిధి***
- అగ్ని ప్రమాదానికి సరుకును పూర్తి బీమా చేసినప్పుడు నష్టం ఏర్పడితే దాన్ని పూర్తి మొత్తంతో? – ***వర్తకం ఖాతాకు క్రెడిట్ చేయాలి***
- సరుకు సొంతానికి వాడుకున్నప్పుడు చిట్టాపద్దు? – ***సొంతవాడకాల ఖాతా డెబిట్ టు కొనుగోలు ఖాతా***
- ముగింపు లెక్కల్లో సర్దుబాట్లను? – ***రెండు చోట్లా రాయాలి***

- జనరల్ మేనేజర్‌కు నికరలాభంలో నిర్ణీత శాతం కమీషన్ ఇచ్చినప్పుడు? – ***నికరలాభం రేటు/100***
- లాభంలో కమీషన్ చార్జీ చేసిన తర్వాత నికర లాభంపై జనరల్ మేనేజర్‌కు కొంత శాతం ఇచ్చినప్పుడు? – ***నికరలాభం రేటు/100+రేటు***
- ఆవర్జాలోని అన్ని ఖాతాలు చూపే డెబిట్, క్రెడిట్ నిల్వలను వాటి మొత్తాలను చూపే నివేదిక? – **అంకణా**
- ఖాతా పుస్తకాల అంకగణిత కచ్చితత్వాన్ని పరీక్షిం చడానికి ఆవర్జాఖాతాల డెబిట్, క్రెడిట్ నిల్వల సహాయం తో తయారు చేసే నివేదిక? – **అంకణా**
- వర్తకపు, లాభనష్టాల ఖాతా, ఆస్తి, అప్పుల పట్టీ తయారీకి ఉపయోగపడేది? – **అంకణా**
- అంకణా తయారు చేయాలంటే వ్యాపార సంస్థలు తప్పనిసరిగా? – **జంటపద్దు విధానాన్ని ఆచరించాలి**
- ఖాతా పుస్తకాల్లో ఏవైనా తప్పులు దొర్లినట్లయితే వాటిని కనిపెట్టి సరిదిద్దడానికి? – **అంకణా ఉపయోగపడుతుంది**
- అంకణా వల్ల? – **అన్ని తప్పులు వెల్లడికావు**
- అంకణాను తయారు చేసే రెండు పద్ధతులు? – **మొత్తాల పద్ధతి, నిల్వల పద్ధతి**

**వర్తకం ఖాతా నమూనా**

**...తేదీతో అంతమయ్యే సంవత్సరానికి ...వారి వర్తకం ఖాతా**

| వివరాలు | రూ | వివరాలు | రూ |
|---|---|---|---|
| To ప్రారంభసరుకు | xx | By అమ్మకాలు | |
| To కొనుగోలు | xx | – వాపసులు | xx |
| – కొ.వాపసులు | xx | By ముగింపు సరుకు | x |
| To ప్రత్యక్ష వ్యయాలు | xx | By స్థూలనష్టం | xx |
| To స్థూల లాభం | xx | | |
| | xxx | | xxx |

| అప్పులు | | ఆస్తులు | |
|---|---|---|---|
| దీర్ఘకాలిక అప్పులు | | చరాస్తులు | |
| బ్యాంకు నుంచి రుణం | XX | రుణగ్రస్తులు | |
| తనాఖా అప్పు | | స్వల్పకాలిక పెట్టుబడులు | XX |
| స్థిర అప్పులు | | వసూలు బిల్లులు | |
| మూలధనం | | సరుకు ముందు | |
| +నికరలాభం | XX | చెల్లించిన ఖర్చులు | |
| +మూలధనంపై వడ్డీ | | స్థిరాస్తులు | XX |
| – నికరనష్టం(వస్తే) | XX | ప్లాంటు యంత్రాలు | |
| –సొంతవాడకాలు | | పెట్టుబడులు | |
| | | భూమి, భవనాలు | XX |

| | |
|---|---|
| ఫర్నీచర్ | |
| **కృత్రిమ ఆస్తులు** | |
| ప్రారంభఖర్చులు | XX |
| భారీ ప్రకటన ఖర్చు | |
| **కనిపించని ఆస్తులు** | |
| గుడ్‌విల్ పేటెంట్లు | XX |
| కాపీ రైట్లు | |
| ట్రేడ్ మార్కులు | XXX |

## ఉమ్మడి వ్యాపార ఖాతాలు

- ఇద్దరు, అంతకన్నా ఎక్కువ మంది సభ్యులు సంస్థపేరు లేకుండా నిర్ణీత వ్యాపారాన్ని చేపట్టి, తద్వారా వచ్చే లాభనష్టాలను పంచుకొనే ఒప్పందంతో ఏర్పడిన తాత్కాలిక భాగస్వామ్య వ్యాపారం? – **ఉమ్మడి వ్యాపారం**
- ఉమ్మడి వ్యాపార వ్యవహారాలను నమోదు చేసేందుకు ఉన్న పద్ధతులు? – **మూడు రకాలు**
- ఉమ్మడి భాగస్తులంతా ఒకే స్థలంలో ఉండి, వ్యాపార పరిమాణం పెద్దగా ఉన్నప్పుడు అందరూ జంటపద్దు పుస్తకాలను తయారు చేసే పద్ధతి? – **ప్రత్యేక ఖాతా పుస్తకాలు తెరవడం**
- ప్రత్యేక ఖాతా పుస్తకాల పద్ధతిలోని ఖాతాలు? – **ఉమ్మడి బ్యాంకు ఖాతా, సహభాగస్తుల వ్యక్తిగత ఖాతాలు, ఉమ్మడి వ్యాపారం ఖాతా**
- సహభాగస్తులు వేర్వేరు ప్రాంతాల్లో ఉంటూ, వ్యాపారం పరిమితంగా ఉన్నప్పుడు ఉమ్మడి వ్యాపారంలో తెరిచే ఖాతాలు? – **ఉమ్మడి వ్యాపార ఖాతా, ఇతర సహభాగస్తుల ఖాతాలు**

**ద్రవ్యత్వ పద్ధతిలో ఆస్తి అప్పుల పట్టీ నమూనా**

**...తేదీ నాటికి ...వారి ఆస్తి అప్పుల పట్టీ**

| అప్పులు | | రూ. | ఆస్తులు | | రూ. |
|---|---|---|---|---|---|
| ప్రస్తుత అప్పులు | | | లిక్విడ్ ఆస్తులు | | |
| చెల్లింపు బిల్లులు | | | చేతిలోనగదు | | |
| వివిధ రుణదాతలు | | | బ్యాంకులో నగదు | | |
| బ్యాంకు ఓవర్ డ్రాఫ్ట | | | ఫిక్సడ్ డిపాజిట్లు | | |
| చెల్లించాల్సిన ఖర్చులు | | | | | |

## ముఖ్యాంశాలు

- వ్యాపారంలో వ్యాపారస్తుడు పెట్టుబడి పెట్టిన మొత్తం మూలధనం.
- నగదు లేదా సరుకులను యజమాని సొంతానికి వాడుకుంటే వాటిని సొంతవాడకాలు అంటారు.
- తొలి పద్దు పుస్తకాన్ని చిట్టా అంటారు.
- ఖాతాల సంపుటిని ఆవర్జాగా పేర్కొంటారు.

## లాభనష్టాల ఖాతా నమూనా

**... తేదీతో అంతమయ్యే సంవత్సరానికి ... వారి లాభనష్టాల ఖాతా**

| వివరాలు | రూ. | వివరాలు | రూ. |
|---|---|---|---|
| To తెచ్చిన స్థూల నష్టం | xx | By తెచ్చిన స్థూల లాభం | xx |
| To కార్యాలయ, పరిపాలన ఖర్చులు | xx | Byఅన్ని పరోక్ష ఆదాయాలు | |
| To ఆర్థిక ఖర్చులు | xx | -వచ్చిన డిస్కౌంట్, వచ్చిన కమిషన్ | |
| To అమ్మకం, పంపిణీ ఖర్చులు | xx | - శిక్షణ రుసుం | |
| To నిర్వహణ, తరుగుదలలు | xx | | |
| To చిల్లర ఖర్చులు | xx | | |
| To అగ్ని ప్రమాదనష్టం | xx | - బీమా క్లెయిమ్ | |
| To నికర లాభం | xx | Byనికర నష్టం | xx |
| (మూలధన ఖాతాకు మళ్లింపు) | xxx | (మూలధన ఖాతాకు మళ్లింపు) | xxx |

- మూలధనం వ్యక్తిగత ఖాతాకు చెందినవి.
- నగదు వాస్తవిక ఖాతాకు చెందినది.
- జీతాలు నామమాత్రపు ఖాతాకు చెందినది.
- సహాయక చిట్టాలు ఎనిమిది రకాలు.
- రుణదాత రుణగ్రస్తునికి ఇచ్చే డిస్కౌంట్ నగదు డిస్కౌంట్.
- వర్తకుడు, కొనుగోలుదారునికి అమ్మకపు ధరపై ఇచ్చే తగ్గింపును వర్తకపు డిస్కౌంటు అంటారు.
- వర్తకపు డిస్కౌంటును ఖాతాపుస్తకాల్లో నమోదు చేయకూడదు.
- చిట్టా, ఆవర్జాగా ఉపయోగపడే పుస్తకాన్ని నగదు పుస్తకమని అంటారు.
- ఓవర్ డ్రాఫ్ట్ పద్ధతిలో నగదు పుస్తకంలో క్రెడిట్ నిల్వ చూపుతుంది.
- పాస్‌బుక్ క్రెడిట్ నిల్వ చూపే పద్ధతి అనుకూల నిల్వ పద్ధతి.
- మూలధన అంశాలను ఆస్తి, అప్పుల పట్టీలో నమోదు చేస్తారు.
- రాబడి అంశాలను లాభనష్టాల ఖాతాలో నమోదు చేస్తారు.
- ఫర్నిచర్ కొనుగోలును సాధారణ ఖర్చుల ఖాతాకు డెబిట్ చేయడాన్ని సిద్ధాంతపరమైన తప్పులు అంటారు.
- కన్‌సైనీ, కన్‌సైనర్‌కు పంపే నివేదికను అకౌంట్ సేల్స్ అంటారు.
- కన్‌సైన్‌మెంట్ ఖాతా నామమాత్రపు ఖాతాకు చెందినది.
- అకౌంటింగ్ సూత్రం ప్రకారం నమోదు చేయని వ్యవహారాలను సిద్ధాంతపరమైన తప్పులుగా పేర్కొంటారు.
- వ్యవహారాలను పూర్తిగా నమోదు చేయకుండా వదిలేసిన తప్పులు ఆకృతి తప్పులు.
- కన్‌సైనీ ఖాతా వ్యక్తిగత ఖాతాకు చెందినది.
- ఆస్తి జీవితకాలం పూర్తయిన తర్వాత మిగులు విలువను తక్కువ విలువ లేదా అవశేషపు విలువ అని అంటారు.
- అసాధారణ నష్టాన్ని కన్‌సైన్‌మెంట్ ఖాతాలో క్రెడిట్ వైపున వేస్తారు.
- ఆస్తి విలువ మాత్రమే కాకుండా ఆస్తి ధరపై వడ్డీని కూడా పరిగణనలోకి తీసుకునే పద్ధతిని వార్షిక పద్ధతి అంటారు.
- వ్యాపార వ్యవహారాలను చిట్టా నుంచి ఆవర్జాకు బదిలీ చేయడాన్ని నమోదు అంటారు.